

ఆంధ్రా, రైల్వేస్ మ్యాచ్ డ్రా



తలపడుతున్న ఆంధ్రా, రైల్వేస్ జట్లు

ప్రజాశక్తి-కడప

కడపలోని ఎసిఎ స్టేడియంలో సి.కె.నాయుడు ట్రోఫీలో భాగంగా నాలుగు రోజులుగా జరిగిన ఆంధ్ర, రైల్వేస్ జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. 3 వికెట్ల నష్టానికి 638 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రైల్వేస్ జట్టు 231.0 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 865 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టులోని అన్స్ యాదవ్ 268, అంచిత్ యాదవ్ 133, తౌఫిక్ ఉద్దీన్ 87 పరుగులు చేశారు. ఆంధ్ర జట్టులోని టి.వంశీకృష్ణ 2, టి.విజయ్ 2, వై.వాసు 2 వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేసింది. రైల్వేస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 865 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా మొదటి ఇన్నింగ్స్‌లో రైల్వేస్ జట్టు ఆధిక్యత సాధించింది.

కంచే చేను మేస్తే కాపాడేదెవరు? : సిపిఎం



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కంచె చేను మేస్తే కాపాడేది ఎవరన్నట్లుగా జిల్లాలో పరిస్థితి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. బి.కొత్తకోట మండలంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులకు అండగా ఉన్నారని, పేదలకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట మండలంలో అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములు, పేదల భూములు కబ్జా అయిపోతున్నాయని విమర్శించారు. గతంలో తహశీల్దార్‌గా పనిచేసిన రఫిక్ అహ్మద్ యథేచ్ఛగా దొంగ పట్టాలు, వన్ బిలు మంజూరు చేశారని తెలిపారు. ఆయన మంజూరు చేసిన పట్టాలపై సమగ్రంగా విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. గోళ్ళపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 427బి2బిలో నలుగురికి బ్రిటిష్ కాలం నుంచి జాయింట్ హక్కు ఉంటే, రఫిక్ అహ్మద్ సృష్టించిన ఫేక్ వన్ బి కారణంగా పేదలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. రికార్డులు పరిశీలించి బాధితులకు అండగా నిలబడాల్సిన పోలీసులు భూ హక్కుదారులను భూమిలోకి పోనియ్యకుండా అడ్డుపడటం వలన మంగళవారం చెలరేగి పోయిన కబ్జాదారులు ఎలాంటి పత్రాలు లేకపోయినా కొడవలి, ఇనప రాడ్లతో దాడులకు తెగబడినా అధికారులు స్పందించక పోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని బి.కొత్తకోట మండలంలో భూ కబ్జాలు అరికట్టాలని, గోళ్ళపల్లి గ్రామంలో 427బి2బి సర్వే నెంబరులో ఉన్న భూములను పేదలకు విడిపించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరప్ప, గోళ్ళపల్లి గ్రామ ప్రజలు రమణప్ప, రెడ్డెప్ప, వెంకటరమణ, శ్రీనివాసులు, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ వైసిపికే అధికారం : ఎంపీ

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రానుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా సర్వేలు జేజేలు పలుకు తున్నాయని లోక్‌సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి తెలిపారు. బుధవారం పీలేరు వైఎస్ఆర్ కళ్యాణ మండపంలో వైసిపి శ్రేణులతో పెద్దిరెడ్డి సుధీర్ కుమార్‌రెడ్డి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తనపై ఇతర బాధ్యతలు కూడా ఉన్నందున, క్యాడరుతో కలవడానికి తగినంత సమయం కేటాయించలేక పోయానన్నారు. ఇకపై అందరికీ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు విభేదాలు విస్మరించి పార్టీ విజయం కోసం కలిసి పని చేయడానికి సంసిద్ధులుగా ఉండాలని కోరారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దిరెడ్డి కుటుంబ సహకారంతో కృషి చేశానన్నారు. పట్టణానికి వంద పడకల ఆసుపత్రి, నాలుగు వరుసల బైపాస్ రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, హిందూ ముస్లిం క్రైస్తవ స్మశాన వాటిక ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాను ఇప్పటివరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని, అందులో రెండు సార్లు పీలేరు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి తాను వరుసగా రెండు పర్యాయాలు గెలవడానికి సహకరించి తోడ్పాటు అందించిన పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో పెద్దిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి పీలేరు, కెవి పల్లి మండలాలకు ఇన్చార్జి బాధ్యతలు తీసుకుని కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నారని తెలియజేశారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి, వారి రాజకీయ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని, పీలేరులో మైనార్టీల కోసం షాదీ మహల్ నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు కూడా కేటాయించిందని తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు పంచాయతీల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశమై క్షేత్ర స్థాయిలో పార్టీ స్థితిగతులు, నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న విభేదాలు, ఇతర సమస్యలపై సమీక్షించారు. ముందుగా జిల్లా పర్యాటక శాఖ కౌన్సిల్ సభ్యులు షేక్ షాకీర్, షేక్ జావీద్, సచివాలయ అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే, ఎంపీలకు స్వాగతం పలికారు. సమావేశంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి, పీలేరు నియోజకవర్గంలో బాధ్యులు సహదేవరెడ్డి, వైకాపా యువ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, జీవి రాకేష్ రెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ సి.హరీష్‌రెడ్డి, గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ నాయుడు, అన్నమయ్య జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు డాక్టర్ షేక్ హబీబ్ బాష, జడ్‌పిటిసి ఏటిరత్న శేఖర్‌రెడ్డి, ఎంపిపి కంభం సతీష్ కుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటాచలపతి, సర్పంచ్ షేక్ జినత్‌షఫీ, మాజీ ఎంపిపి డాక్టర్ కదిరి వెంకటరామయ్య, హుమయూన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

ఆత్మీయమా..అల్టిమేటమా!

- రాయచోటి టిడిపిలో నాటకీయ పరిణామాలు
- వరుస సమావేశాలతో ఆర్ఆర్ హల్‌చల్
- టికెట్ వేటలో వ్యూహాత్మక ఎత్తుగడల్లో నేతలు
- టిడిపి శ్రేణుల్లో గందరగోళం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాయచోటి రాజకీయం ఆసక్తికర మలుపులు తీసు కుంటోంది. టికెట్ వేటలో నాదంటే నాది పైచేయి అనే ఎత్తుగడలతో రాజకీయం వేడెక్కుతోంది. టికెట్ వేటలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గడికోట ద్వారకనాథరెడ్డి, ఆర్,రమేష్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు వ్యూహాత్మక ఎత్తుగడల్లో నిమగ్నమయ్యారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు టికెట్ పట్ల స్పష్టత ఇవ్వకపోవడం గందర గోళానికి దారితీస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌రెడ్డికి టికెట్ పట్ల భరోసా ఉండేది. రాయ చోటి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలతో దగ్గరగా, సన్ని హితంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 20 రోజుల నుంచి రాయచోటి టికెట్ రేసులోకి పలు వురి పేర్లు అనూ హ్యంగా తెరపైకి రావడం, వారికి అను కూలమైన పరిణామాలు చోటుచేసుకుంటుండడంతో అసహనం పెల్లు బికినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆర్,రమేష్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాల్లో ఆత్మీయ సమావేశాల పేరుతో ఒత్తిడి రాజకీయా నికి తెరతీయడం ఆసక్తికరంగా మారింది. ఇందులో టిడిపి అధి ష్టానంపై ఒత్తిడి పెంచడమా, టికెట్ లభించే అవకాశం లేదనే సమాచారంతో అల్టిమేటమ్ చేయడమా, తన దారి తాను చూసుకునే రాజకీయం నెరపడమా అనే భిన్న కోణాల్లో రాజకీయ చదరంగానికి తెర తీసినట్లు తెలుస్తోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనా థరెడ్డి రాయచోటి కేంద్రంగా భారీ డిన్నర్‌ను ఏర్పాటు చేయడం, ఆపేరుతో అనుచరులు, కార్యకర్తలను సమీ కరించే ప్రయత్నం చేయడం, అంతకు ముందు టిడిపి టికెట్ తనకు ఇచ్చారనే పేరుతో రాంప్రసాద్‌రెడ్డి సామాజిక మాధ్యమాల్లో లీకులివ్వడం, అనుచరులతో బాణాసంచా కాల్చడం వంటి కార్య కలాపాలు సాగించడం వంటి పరిణామాలు ఆందోళన కలిగించి ఉంటాయ నడంతో సందేహం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో రాంప్రసాద్‌రెడ్డికే టికెట్ ఖరార వుతుందని చర్చ జోరుగా నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న రమేష్‌రెడ్డి తనను నిర్లక్ష్యం చేయడంపై కినుక వహించి నట్లు సమాచారం. ఈనేపథ్యంలో వరుసగా ఆత్మీయ సమావేశాలు నిర్వ హించిన అనంతరం పార్టీ మారతారనే ప్రచారం సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రాయచోటి టికెట్ ఎటువంటి మలుపులు తీసు కుంటుందో, పార్టీకి ఏమేరకు నష్టం వాటిల్లు తుందో ననే ఆందోళన శ్రేణుల్లో నెలకొంది. దీనిపై ఇటీవల ఆయన మీడి యాతో మాట్లాడుతూ తాను పార్టీ మారుతారని వస్తున్న వార్తల పట్ల మాట్లాడుతూ తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, అటువంటి పరిస్థితి ఎదురైతే ఆలో చిస్తానని పేర్కొనడం ప్రాప్తకాలజ్ఞతను తలపి స్తోందని చెప్పవచ్చు. తనపై అధిష్టానానికి తప్పుడు ఫిర్యా దులు చేశారని, పార్టీ మారుతున్నాననే తప్పుడు ప్రచారాన్ని నమ్మ రాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేయడం గమనార్హం. ఎన్నికలకు తక్కువ వ్యవధి ఉండడం వల్లే ఆత్మీయ సమావేశాలు నిర్వహించానని చెప్పడం విశేషం. ఏదేమైనా టిడిపి అధిష్టానం రాయచోటి బరిలో ఎవరిని అభ్యర్థిగా నిలుపుతుంది, సంతృప్తులను ఎలా బుజ్జగించి దారి తెస్తుందో వేచి చూడాల్సి ఉంది.

> రాయచోటి రాజకీయం ఉత్కంఠను కలిగిస్తోంది. ప్రతిపక్ష టిడిపిలోని నలుగురు ఆశావహులు టికెట్ కోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. వీరిలో ఒకరు పార్టీ టికెట్‌పై తనకు హామీ ఇచ్చిందనే పేరుతో సోషల్ మీడియా వేదికగా హల్‌చల్ చేయగా, మరొకరు భారీ డిన్నర్‌ను ఏర్పాటు చేయడం, తాజాగా మరొకరు టికెట్ పట్ల హామీ లభించని నేపథ్యంలో ఆత్మీయ సమావేశాల పేరుతో అల్టిమేటమ్ తరహా రాజకీయాన్ని నెరపుతుండడం ఆసక్తిని కలిగి స్తోంది. ఇలా ఎవరికి వారు వ్యూహాత్మక రాజకీయాలు నెరుపుతుండ డంతో టిడిపి శ్రేణుల్లో గందరగోళం నెలకొంది.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

ఎన్నికల విధులలో శిక్షణ, పక్కా ప్రణాళిక, సమాచార సాంకేతికత కీలక పాత్ర పోషిస్తాయని, ఎన్నికలకు సంబంధించిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. బుధవారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024పై అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో శిక్షణ, ప్రణాళిక తయారు చేసుకోవడం, సమాచార సాంకేతికతను ఉపయోగించుకోవడం అనే మూడు అంశాలు చాలా కీలకమని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులందరికీ సరైన శిక్షణను అందించగలిగితే ఎన్నికలను నిర్వహించడం చాలా సులువు అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల శిక్షణకు సంబంధించిన నోడల్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, డిపిఒ ధనలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఈరోజు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన, ఏ విషయాలైనా సరిగా అర్థం కాకపోతే మళ్లీ మళ్లీ అడిగి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల విధులలో చిన్న చిన్న తప్పిదాలే ఫలితాలలో ఎక్కువ ప్రభావం చూపిస్తాయని పేర్కొన్నారు. శిక్షణలో ఏ విషయాలైతే నేర్చుకుంటారో వాటినే ఎన్నికల విధులలో పాటించాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రేట్కనర్ రెడ్డి బాబు, ఎపిఎండిసి పీడీ వెంకటేశ్వర రెడ్డి, డిపిఒ ధనలక్ష్మి ఇవిఎంల నిర్వహణపై వివరణాత్మక శిక్షణ తరగతుని నిర్వహించారు. శిక్షణలో మాస్టర్ ట్రైనర్ రెడ్డి బాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల

రక్తదాతలు.. ఆపద్బాంధవులు : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన రక్త నిల్వ కేంద్రం, రూ.25లక్షలతో ఏర్పాటు చేసిన ల్యాబ్ పరకరాలను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసరమ సమయంలో రక్తం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే దొరుకుతుందన్నారు. రక్త పరీక్షలు, లివర్, కిడ్నీ పరీక్షలు, పూర్తి రక్తంలో పిక్చర్ వంటి పరీక్షలు ప్రజలకు ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలు, లక్షలు ఖర్చు చేసుకోనవసరం లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం, వైద్యులు శివాని, సోని, శ్రీలక్ష్మి, హర్షిత రెడ్డి, కిషోర్, శ్రీనివాసులు, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల ఆనంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీమ్, కువైట్ శంకరాచారి, వైద్య సిబ్బంది సుధాకర్, బాబా ఫక్రుద్దీన్, జావిద్, విజ్ఞాన్, నాగిరెడ్డి, మురళి, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

కలెక్టరేట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

నూతనంగా నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు ఎంపిక చేసిన స్థలాన్ని, క్రికెట్ స్టేడియంను బుధవారం కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు. నూతనంగా నిర్మించబోయే కలెక్టరేట్ కాంప్లెక్స్‌కు ఎన్నుకున్న స్థల వివరాలను ఆర్‌డిఒ రంగస్వామిని, సంబంధిత సర్వేయర్లను, ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్‌ల గురించి ఆర్అండ్‌బి ఎస్ఇ సహదేవరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ను నిర్మించడానికి ఎంపిక చేసిన స్థలాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం దిగువ అబ్బవరంలో నూతనంగా నిర్మిస్తున్న వైయస్సార్ క్రికెట్ స్టేడియంను సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

జర్నలిస్టులపై దాడులు పిరికిపంద చర్య

ప్రజాశక్తి-నందలూరు

జర్నలిస్టులపై దాడులు పిరికి పంద చర్య అని, జర్నలిస్టులకు రక్షణ కల్పిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల పత్రిక విలేకరులు పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులకు నిరసనగా మండల పత్రిక విలేక రులు స్థానిక తహశీల్దార్ షేక్ మహబూబ్ బాషాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ మధ్య కాలంలో అమరావతి, రాప్తాడు, కర్నూలు ప్రాంతాలలో వైసిపి రౌడీ మూకలు అమాను షంగా నిజాన్ని నిర్భయంగా వెలికి తీస్తున్న జర్నలి స్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్న లిజంపై దాడులు పెరిగిపో యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అయినా ఇటు వంటి చర్యలను ప్రభుత్వాలు అడ్డు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్ర మంలో జర్నలిస్టులు శివ శంకర్, పగడాల రంగ స్వామి, సురేష్, శ్రీరాములు, మెహర్, జయసింహ, కసువు వెంకట రమణ, పాల రమణ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్:** ఓటమితో పాటు పరాభవం ఖాయమని తెలిసి ఉద్దేశ్య పూర్వకంగానే మీడియా సంస్థలు, ప్రతినిధులపై వైసిపి రౌడీ మురాతో దాడులు చేయిస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చంగల్ రాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రశ్నించే గళం వింటే సిఎం జగన్‌కు ఒణుకని, అందుకే ఆయనకు ప్రజలు, ప్రతిపక్షపార్టీలు, మీడియా అంటే భయమని అన్నారు. **ములకలచెరువు :**వైసిపి పాలనలో పత్రికలపై వైసిపి కక్షసాధింపు చేస్తోందని టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ అన్నారు.రాప్తాడులో సిద్ధం బహిరంగ సభలో ఫోటో గ్రాఫర్ దాడి, కర్నూలులో పత్రికా కార్యాలయంపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ములకల చెరువు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిం చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కెవి రమణ, చెన్నక్రిష్ణ, నాగ రాజుయాదవ్, కేశవులు, వెంకటస్వామి, రమణమూర్తి, రమణారెడ్డి, శ్రీనివాసులు, ప్రతాప్ గౌతం, రెడ్డెప్ప పాల్గొన్నారు.



గాలివీడు: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ గంగానాథ్‌బాబు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-గాలివీడు

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని లక్కిరెడ్డిపల్లి సిఐ గంగానాథ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎగువగొట్టివీడు కస్పాలో గ్రామస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టానికి వ్యతిరేకంగా ఉండకుండా అందరూ సహకారాలుగా ఉండాలని పేర్కొ న్నారు. మహి ళలకు ఏమైనా అన్యాయం జరిగితే డయల్ 100కు సంప్రదించాలని సూచించారు. ప్రతి గ్రామానికి ఒక పోలీసును ఏర్పాటు చేశామని ఆ పోలీస్ నెంబర్‌తో మీరు కలిసి సంప్రదించిన తర్వాత మా సిబ్బంది వచ్చి మిమ్మల్ని అదుకొని న్యాయం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్రసాద్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **చిన్నమండెం:** మండల పరిధిలోని చాకిబండ గ్రామంలో స్థానిక ఎస్ఐ రమేష్‌బాబుసైబర్ నేరాలు, ప్రమాదక ర వాహన ప్రయాణం గురించి అవగాహన కల్పించారు. లోన్‌యాప్స్ ద్వారా ప్రజల మోసపోకుండా సలహాలు, సూచనలు అందించారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

మెరుగైన వైద్య సేవలందించాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-పీలేరు

కుటుంబ వైద్యుల విధానాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం కంభంవారిపల్లి మండలం, గోరంట్లపల్లె పంచాయతీ, జంగంపల్లిలో 104 వాహనంలో చేస్తున్న ఒపి నమోదు, మందుల నిల్వలను ఆయనః పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ కొండయ్య వైద్య సిబ్బందితో మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల్లో రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి సేవలందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. అనంతరం సొరకాయలపేట పంచాయతీ, మిన్నంరెడ్డిగారిపల్లె ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్య సిబ్బంది అక్కడ అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలను కూడా పరిశీలించారు. టీకాల నిల్వ, లబ్ధిదారుల డ్యూ లిస్టును తనిఖీ చేసి, అర్హులైన ప్రతి గర్భిణి, పిల్లలకు100 శాతం టీకాలు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి చంద్ర మైత్రి సుధా, ఆరోగ్య కార్యకర్త రహీన బేగం, 104 వాహన సిబ్బంది ధరణి, రెడ్డి మోహన్, ఆశ కార్యకర్తలు లక్ష్మీదేవి, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నడక ర్యాలీలకే అనుమతులు : డిఎస్‌పి

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మున్సిపల్, పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కడప డిఎస్‌పి ఎం.డి.షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి పొందిన చోట మాత్రమే వాటిని నెలకొల్పాలని తెలిపారు. విద్వేషాలు రగిల్చేలా ఫ్లెక్సీలు ఉండకూడదని పేర్కొన్నారు. మోటార్ సైకిల్, ఆటో, కార్ ర్యాలీలకు అనుమతి లేదని తెలిపారు. ముందస్తు అనుమతితో సాధారణ నడక ర్యాలీలకు మాత్రమే నిబంధనల మేరకు అనుమతిస్తామని పేర్కొన్నారు. నిర్వాహకులు పోలీసు అధికారుల నుంచి అనుమతి పొందిన తేదీ, సమయం, రూట్‌లోనే వెళ్లాలని, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని తెలిపారు. ర్యాలీలలో ఇతరులకు హాని కలిగించే ఎలాంటి వస్తువులు తీసుకెళ్లడం చట్ట రీత్యా నేరమని పేర్కొన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సభను జయప్రదం చేయండి : సలావుద్దీన్

ప్రజాశక్తి-కడప అర్బన్

రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు, దేశాన్ని ఆరెస్సెస్, బిజెపిలను కబంధహస్తాల నుంచి పరిరక్షించుకునేందుకు, అన్నివర్గాల ప్రజలను ఏకతాటిపై తెచ్చి ఈవిఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లే ముద్దు అనే నినాదంతో పోరాటం సాగించేందుకు ముందు కురావాలని సంఘ సేవకులు, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ సలావుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ యూఎస్ మహల్‌లో ఈ నెల 23వ తేదీ ఇవిఎం హటావో దేశ్ బచావో సభను జయప్రదం చేయాలన్నారు. నగరంలోని అన్నివర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రయివేట్ ఆస్పత్రులు రోజువారీ నివేదికలివ్వాలి

- డిప్యూటీ డెమో దేవశిరోమణి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రయివేట్ ఆస్పత్రుల వైద్యులు, స్కాన్ కేంద్రాల వైద్యులు, ల్యాబ్స్, డయాగ్నోస్టిక్స్ కేంద్రాల సిబ్బంది రోజువారీ, నెలవారీ నివేదికలు ప్రభుత్వానికి ఇవ్వాలని అన్నమయ్య జిల్లా డిప్యూటీ డెమో దేవశిరోమని అన్నారు. బుధవారం ఎన్‌జిఒ హోమ్‌లో డివిజన్ పరిధిలోని ప్రయివేటు ఆస్పత్రులు, స్కాన్ సెంటర్స్ వైద్యులు ల్యాబ్స్, డయాగ్నోస్టిక్స్ సిబ్బందికి వారు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన నివేధికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎపిఎపిఎంసిఇ 2002 చట్టం, పిసిపి ఎన్‌డిటి చట్టం 1994 ప్రకారం ప్రయివేటు ఆస్పత్రులు, స్కాన్ సెంటర్స్, ల్యాబ్స్, డయాగ్నోస్టిక్స్ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని నడుపుకోవాలని లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో ఉండా ల్సిన కనీస సౌకర్యాలు తాగునీరు, రోగులు వేచియుండు హాల్, మరుగుదొడ్లు, వార్డులు, ఫైర్ సేఫ్టీ, లిఫ్ట్, ర్యాంప్, పార్కింగ్ ప్రదేశం వంటివి తప్పక నిర్వహించాలని ఆదేశించారు. రోగులకు అందించు చికిత్సలకు బిల్లులు ఇవ్వాలి, వారు అందించు చికిత్సలకు చేయు ఛార్జిలు అనగా ధరల పట్టికను రెసిప్షన్‌లో ప్రజలకు కనపడే విదంగా ఉంచాలన్నారు. డిఎస్ఒ కరీముల్లా మాట్లాడుతూ రోజు వారీ ఆస్పత్రిలో ఒపి వివరాలు, ఐపి వివరాలు, కాన్పులు, అబార్షన్స్, సిజేరియన్ ప్రసవాలు, మాతా శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు, ల్యాబ్‌టెస్టులు, జనన, మరణాలు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా అంటువ్యాధుల పర్యవేక్షకులు వెంకటేష్ మాట్లాడుతూ నమోదవుతున్న అంటువ్యాధులు అనగా వైరల్ జ్వరాలు, టిబి, కామెర్లు, అతిసార వంటి వాటి వివరాలు ఐహెచ్ఐపి పోర్టల్, ఆప్‌లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఒపిలో నమోదయ్యే జ్వరాల వివరాలు రోజువారీ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. నెలనెలా ప్రయివేటు ఆస్పత్రుల రెపోర్టులు పర్యవేక్షణకు గాను డివిజన్ స్థాయిలో కమిటీలు వేస్తున్నామని వారు చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి రిపోర్టు ఉన్నతాధికారులకు అందచేస్తారని తెలిపారు. సమావేశంలో ఎన్‌జిఒ నిర్వాహకులు లలిత, రాయచోటి డివిజన్ పరిధిలోని ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు, స్కాన్ సెంటర్, ల్యాబ్, డయాగ్నోస్టిక్స్ నిర్వాహకులు హెల్త్ ఎడ్యుకేటర్‌లు రాజగోపాల్, ఉష రాణి, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డెమో దేవశిరోమణి


బూత్ కమిటీల జాబితాను నరసింహులుకు అందిస్తున్న గోసాల దేవి

బూత్ కమిటీల ఏర్పాటు పూర్తి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల ఏర్పాటును పూర్తి చేసిందని అన్నమయ్య జిల్లా ఎన్నికల పరిశీలకులు వెంకట నరసింహులు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు గోసాలదేవి ఆధ్వర్యంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోడూరు మండల అధ్యక్షుడు సయ్యద్‌అహ్మద్, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు హరికృష్ణరెడ్డి, చిట్వేలి మండల అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్,పెనగలూరు మండల అధ్యక్షుడు వెంగయ్య, రైల్వే కోడూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నన్నం శివ కృష్ణ, జిల్లా సెక్రటరీ ఉప్పుటూరి సుబ్బరాయుడు, మహిళ నాయకురాలు ఉప్పటూరి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

సిఎంఎలో 38వ ర్యాంకు సాధించిన యశస్వి

ప్రజాశక్తి-సుండుపల్లి



అఖిల భారత స్థాయి సిఎంఎ ఇంటర్‌లో సుండుపల్లెకు చెందిన గుండ్లపల్లి యశస్విని 38వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటుకుంది. మండల కేంద్రానికి చెందిన తిరుమల మెడికల్స్ నిర్వాహకులు గుండ్లపల్లి రమేష్ ఆచారి, పార్వతీల కుమార్తె యశస్విని బుధవారం విడుదల చేసిన ఇంటం సిఎంఎ ఫలితాల్లో 38వ ర్యాంకు సాధించింది. అఖిల భారత స్థాయిలో 50 ర్యాంకులు మాత్రమే ఉంటాయని, దేశవ్యాప్తంగా కలకత్తాలో విడుదల చేసిన ర్యాంకులో 38 ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని యశస్విని తెలిపింది. సుండుపల్లి శారద ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ప్రథమ స్థానంలో నిలిచానని, ఇంటర్మీడియట్ తిరుపతి మాస్టర్ మైండ్‌లో చదివి అనంతరం గుంటూరు మాస్టర్ మైండ్ లో కోచింగ్ తీసుకున్నట్లు తెలిపారు. మాస్టర్ మైండ్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ విద్యార్థిని అభినందించి సత్కారం నిర్వహించారు.


వాలంటీర్లతో మాట్లాడుతున్న ఎంపిడిఒ రామచంద్రారెడ్డి

కులగణన సర్వే వంద శాతం పూర్తి కావాలి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన కులగణన సర్వే త్వరగా వంద పూర్తి చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు చొరవ చూపాలని ఎంపిడిఒ రామచంద్రారెడ్డి ఆదేశించారు. బుధవారం ఎంపి డిఒ కార్యాలయంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వాలం టీర్లు అందరూ ఇంటింటికి వెళ్లి కులాల వివరా లతో పాటు, సామాజిక పరిస్థితులు కూడా తెలుసుకొని సర్వేను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లబ్దిదా రులకు మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీ చంద్రుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.


పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధ్యాపకులు

గురువును మించిన దైవం లేదు

ప్రజాశక్తి-వీరబల్లి

గురువును మించిన దైవం లేదని వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య తెలిపారు. బుధవారం కళాశాల అధ్యాపకులైన శ్రీనివాసులుశెట్టి, రామ నారాయణ ముందస్తు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధనతో విలువలు నేర్పించడంలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. ఉపాధ్యాయలు నిత్య విద్యార్థులని, పదవీవిరమణ సర్వసాధారణమేనని అన్నారు. విశ్రాంత సమయాన్ని ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉండి పదవీవిరమణ పొందడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు శ్రీనివాసులుశెట్టి, రామనారాయణలు పేర్కొన్నారు. అనంతరం వారిని పూలమాలలు, దుశ్శాలువాతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, గాలివీటి వీరనాగిరెడ్డి, కలకడ ప్రిన్సిపల్ రమణయ్య, వేంపల్లి వాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేంద్ర, అధ్యాపకులు నరసింహారెడ్డి, భాస్కర్, రాజశేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

మదనపల్లి బ్రాంచ్, అవెన్యూ రోడ్, మదనపల్లి.

(ప్రధాన కార్యాలయం : చిత్తూరు)

లాకరు తెరుచుట (బ్రేక్ ఓపెన్) మరియు అద్దె బకాయి చెల్లింపునకై తుది ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మా శాఖయందు ఈ దిగువ తెలిపిన సభ్యులు లాకర్ సదుపాయం పొంది మరియు కొన్ని సంవత్సరముల నుండి అద్దె బకాయిలు చెల్లించక మరియు లాకర్ నిర్వహణ జరపనందున అందుబాటులో ఉన్న అడ్రస్సుకు నోటీసులు ఇదివరకే జారీ చేయడమైనది. కానీ వారి నుండి ఎటువంటి స్పందన కానీ సమాధానం కానీ రాలేదు. కావున తుది అవకాశముగా ఈ పత్రిక ప్రకటన ద్వారా తేదీ 26.03.2024 లోపు మొత్తం బకాయిలు చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరుచున్నాము. లేనియెడల బ్యాంకు రూల్స్ ప్రకారం మీ పేరు మీద ఉన్న లాకరు తెరవబడును. మరియు ఇందుకు అయ్యే ఖర్చులు అన్నీ చెల్లించుటకు మిమ్ములను బాధ్యులను చేయుచు మరియు చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలియజేయు చున్నాము. ఈ 26.03.2024 తేదీ తరువాత ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.

క్రమ సంఖ్య	కస్టమర్స్ పేరు మరియు చిరునామా	మొత్తం అద్దె బకాయి
1	సి.వి. శ్రీలక్ష్మి & M.వాసుదేవ రావు, డోర్ నెంబర్ XIV- 356, నాదెళ్ల నారప్ప వీధి, మదనపల్లి- 517 325.	రూ.9116/-

ఇతర వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్ ను సంప్రదించగలరు.
మదనపల్లి,
తేదీ: 22.02.2024

బ్రాంచ్ మేనేజర్
మదనపల్లె.
సెల్: 8886644050

వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : ఆర్‌ఆర్

ప్రజాశక్తి-రామాపురం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి స్వగృహంలో బుధవారం ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, ఆర్‌ఆర్ అభిమానులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని తాను పనిచేసిన విధంగా ఏ ఒక్క నాయకుడు కూడా పనిచేయలేదని అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి పార్టీకి కష్టపడి కార్యకర్తలతో నాయకులతోనూ మమేకమవుతూ పార్టీ పటిష్టానికి కృషి చేశానని చెప్పారు. కొందరు నాపై అధిష్టానానికి తప్పుడు సమాచారం ఇచ్చి తాను సరిగ్గా పని చేయలేదన్న చెప్పడం చాలా బాధించిందని అన్నారు. నేను పార్టీ కోసం ఇన్ని సంవత్సరాలు ఎంతో కష్టపడ్డానని, గ్రామ గ్రామం తిరిగానని, తొక్కని గడపంటూ లేదని అన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లానని, కార్యకర్తలు అందరికీ అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యలను పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆత్మీయ బంధువులుగా ఉన్న కార్యకర్తలను ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆయన అన్నారు. రాబోయే రెండు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలో పోరాటాన్ని మనమందరం కొనసాగించాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన సూచించారు. స్థానిక ఎమ్మెల్యే చెరువులకు నీళ్ల నింపుతామని ఒట్టి మాటలు చెప్పి చేసింది ఏమి లేదన్నారు. రాయచోటి నియోజకవర్గంలో మూడు వేల కోట్లతో అభివృద్ధి చేసామని చెప్తున్నారని ఎక్కడ చేశారో చూపించాలని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి. నాగేందర్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసిలు, నాగ సుబ్బారెడ్డి నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి నరేందర్ రెడ్డి వెంకటరామిరెడ్డి, చంద్రమౌళి, రామకృష్ణ గౌడ్ నాగభూషణ్ రెడ్డి, ఖాదరవల్లి హరిప్రసాద్ షంషేర్, ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆర్‌ఆర్ అభిమానులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి

తెలుగు భాషను కాపాడుకుందాం


మాట్లాడుతున్న బొట్టా రామచంద్రయ్య నాయుడు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తేనెలూరు నట్టి తెలుగు భాషను నిర్లక్ష్యం చేస్తే భాష మనుగడకు, తెలుగు జాతి ఉనికికి పెను ప్రమాదమని ప్రతి ఒక్కరూ భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు భాషా సంరక్షణ సమితి రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బుధవారం స్థానిక రీజెన్సీ నలంద పాఠశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు బి.వి.నారాయణరాజు మాట్లాడుతూ అమ్మ ఉగ్గు పాలతో రంగరించి నేర్పిన మాతృభాష తెలుగును అన్ని తావుల్లో వ్యక్తీకరించడం ద్వారా, వ్రాయడం ద్వారా భాషను కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం తెలుగు భాష గొప్పతనంపై విద్యార్థులు పాటలు పాడుతూ చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ అబ్దుల్లా, పాఠశాల సిఇఒ విజయ చందు, రీజెన్సీ నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్‌రావు, అధ్యాపకులు వెంకట నాయుడు, విజయమ్మ, నాగార్జున, శ్రీవిద్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట నరసయ్య పాల్గొన్నారు

మధురమైనది మన మాతృభాష

నందలూరు: మధురమైన భాష మన తెలుగు భాష అని అటువంటి మాతృ భాషను కాపాడుకోవాల్సినటువంటి అవసరం ప్రతి ఒక్క తెలుగువారిపైన ఉందని నాగిరెడ్డిపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంద ర్భంగా తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, గీతా, రమణమ్మల ఆధ్వర్యంలో పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని తరగ తుల విద్యార్థులు తమ మాతృభాషాభిమానాన్ని చాటుకుంటూ పద్యాలు, సామె తలు, సూక్తులు, కవితలు వినిపించారు. ప్రత్యూష, శ్రీనాథ్, అఖిల, అమీనా, ఫర్వీన్ సుల్తానా, స్పందన లు ఒక్కొక్కరు పది పద్యాలు చెప్పి బహుమ తులను అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, శిల్పి ఆనందచారి, బోగా వెంకటసుబ్బయ్య, విజయ కుమారి, మస్తాన్, రమణమ్మ, ప్రమీల, రాహేల్, జ్యోతి ప్రియ, సుబ్బరాయుడు, జీవి ప్రసాద్ రావు జివి.రమణ పాల్గొని మాతృభాషా ప్రాధాన్యతను వివరించారు.


బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇష్టంతో చదివితే విజయం సొంతం


ఆర్‌జెడిని సన్మానిస్తున్న ఎంఇఒ, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-పుల్లంపేట

విద్యార్థులు విద్యాభ్యాసంలో కష్టపడి ఇష్టంగా చదివితే విజయం సొంతమవుతుందని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ప్రిన్సిపల్ రూత్ మేరీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల ఆవరణలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్‌జెడి రాఘవరెడ్డి, ఎంఇఒ చక్రధర్‌రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యా ర్థులు క్రమశిక్షణతో కూడిన చదువు ఆవశ్యకమని విద్యాభ్యాసం ఒక ప్రణాళిక బద్ధంగా చదివి త్వరలో జరగబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలిపారు. ప్రభుత్వం బాలిక విద్యల కోసం అనేక వసతులతో పాటు సాంకేతిక విద్య కోసం పెద్దపీట వేసిందన్నారు. భవిష్యత్తు చదువుల కోసం విద్యపై దృష్టి సాధించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మూరి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫైల్స్‌ను అందించారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మూరి శ్రీనివాస్, ఎంపిపి ముద్దా బాబుల రెడ్డి, డాక్టర్ మనోజ్ కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఆదినారాయణ రెడ్డి, రవికుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలివీడు : ఇంటర్మీడియట్ కోర్సు పూర్తయిన వెంటనే విద్య పూర్తి కాదని విద్యలో నైపుణ్యాన్ని పెంచుకొని జీవితాంతం వరకు నేర్చుకోవాలని ఆలోచన తపన కలిగి ఉండాలని ఎంఇఒ-1 పిల్లి నాగరాజు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌ఆర్ జూనియర్ కళాశాల ఆవరణంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలోఎంఇఒ-2 శ్రీనివాసులు, ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, ఎగువగొట్టివీడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి, అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి-కడప

ఆంధ్ర రాష్ట్ర పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక గోకుల్ సర్కిల్ వద్ద 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.రామ చంద్రారెడ్డిలతో కలిసి అంజాద్‌బాషా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కడప నగరాభివృద్ధిలో భాగంగా ఎన్నడూ లేని, ఎవరూ ఆలోచించలేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత కడప నగర రూపురేఖలు మార్చే అంశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సురేష్‌బాబు మాట్లాడుతూ నగరాన్ని రూ.2500 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఎమ్మెల్సీ ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్‌కుమార్, కార్పొరేటర్లు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాకేష్ చంద్ర, ఆర్యవైశ్య సంఘం గుప్ప చంద్రశేఖర్, మునగ శ్రీనివాసులు యనమల రమణయ్య, ముల్లంగి కృష్ణమూర్తి, పలుకు సుబ్బరాయుడు, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రారెడ్డి, సుభాన్‌బాషా, పస్తం అంజి, సిహెచ్ సునీల్ కుమార్, అబ్దుల్ రౌఫ్, సుబ్బమ్మ, నసీమా సుల్తాన్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి మంచి పేరు సంపాదించాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రమైన చాపాడులోని కస్తూర్బా పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి అధ్యక్షతన పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పిఒ మాట్లాడుతూ కస్తూర్బా బాలికలకు ప్రభుత్వం విద్యతోపాటు చక్కటి హాస్టల్ వసతిని ఏర్పాటు చేసిందన్నారు. ఎంఇఒ వంశీకృష్ణ మాట్లాడుతూ 10, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కష్టపడి చదవాలన్నారు. మొదటి స్థానంలో నిలిచే విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సామాజిక సేవాకర్త శివారెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

P.Adhi Lakhumma Akepadu villege Rajampet Mandalam Annamayya Dist AP India.
I have lost My original Passport **NO:T2515765** While Traveling Atchanapalli to Rajampet in Auto on 17.02.2023 any body found please inform **Mobile Number +918712188038**

ఎంజెఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముస్లిం జన సైన్యం సిద్ధాంతాలను ప్రజలులోకి తీసుకెళ్దామని జమ్మలమడుగు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అల్లం సూర్యనారాయణ తెలిపారు. అల్లం సూర్యనారాయణ స్వగృహంలో బుధవారం ముస్లిం జనసైన్యం (ఎం.జె.ఎస్)సంస్థ వ్యవస్థాపకులు షేక్ అలీ అల్లం సూర్యనారాయణ చేతుల మీదుగా సంస్థ సిద్ధాంతాలున్న కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా రాజకీయాల్లో జవాబుదారీతనంతో నడుచుకుంటూ జనసేన పార్టీ సైద్ధాంతిక విలువలకు కట్టుబడి ప్రజలను జనసేన పార్టీలో మమేకం చేయడంలో ముందుండాలన్నారు. ఎంజెఎస్ వ్యవస్థాపకులను, నాయకులను అభినందించారు. కార్యక్రమంలో ఎంజెఎస్ నాయకులు కరిముల్లా, జిలాన్ బాషా, గౌస్ లాజం, జనసేన సీనియర్ నాయకులు గురుకుమార్, జనసైనికులు కాటమరాయుడు, యోగి, కృపవరం, విజయరాజు పాల్గొన్నారు.

ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలి

ప్రజాశక్తి - మైదుకూరు


మాట్లాడుతున్న జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

జిల్లా వ్యాప్తంగా మార్చి 9న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశాన్ని మైదుకూరులో న్యాయవాదులు, పోలీసు అధికారులతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.ఖాజా మొహిద్దీన్, జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, మైదుకూరు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ సమీర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు జ్వాలా నరసింహ శర్మ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.వీర వరప్రసాద్, బార్ ప్రెసిడెంట్ పి.నారాయణరెడ్డి, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్‌ఆర్ వంశీధర్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


పశువుల పాకను తలపిస్తున్న బస్టాండ్

బస్టాండ్‌ను పట్టించుకునేదెవరు?

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, విద్యార్థులు
- పట్టని అధికారులు

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రంలోని సుండుపల్లిలోని బసాండ్ చెత్తా, చెదారంతో నిండి పశువుల పాకను తలపి స్తుండటంతో అక్కడికి వెళ్లేందుకు ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజూ ఉద్యోగులు, విద్యార్థులు, కూలీలు రాయచోటితో పాటు ఇతర ప్రాంతాల వెళ్లేందుకు బస్‌షెల్టర్ వద్దకు వస్తుంటారు. బస్‌షెల్టర్ లోపల దుమ్ము, దూళి, చెత్తా, చెదారంతో నిండి దుర్గంధం వెదజల్లుతుండటంతో ప్రయాణీకులకు అసౌకర్యంగా మారింది. మరుగుదొడ్లు కూడా లేకపో వడంతో మహిళలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇతర ప్రాంతాలకు స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్టాండ్ సమీపంలో దుకాణాల వద్ద కూర్చొని బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. బస్టాండ్ లోపల అపరిశుభ్రత నెలకొని ఉండటంతో రోగాల బారిన పడాల్సి వస్తోందని అంటున్నారు. బస్టాండ్‌ను శుభ్రం చేయించి కనీస మౌలిక వసతులు కల్పిస్తే తమకు సౌకర్యంగా ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికా రులు స్పందించి బస్టాండ్‌ను శుభ్రం చేయించి మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.


కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రెడ్డిసాహెబ్

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కలసి రావాలని, పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేయాలని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలంలో ఆయన పర్యటించారు. నిమ్మనపల్లె మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్ ఆధ్వర్యంలో మండల బిసి సెల్ అధ్యక్షులుగా రామిశెట్టి నాగరాజు, ఉపాధ్యక్షులుగా హరి ప్రసాద్, వర్కింగ్ ఆర్గనైజింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ చాంద్ బాషా, మహిళ అధ్యక్షురాలు జి.అమరావతి లను నియమిస్తూ నియామక పత్రాలను నియోజకవర్గ నాయకులు ఎస్. రెడ్డి సాహెబ్ చేతుల మీదుగా అందించారు. రెడ్డి సాహెబ్ సమక్షంలో 20 మంది కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించి, కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కలసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా, మదనపల్లె రూరల్ మండల అధ్యక్షులు వై. సురేంద్రరెడ్డి, మహబూబ్ పీర్, బి.నాగరాజు, ప్రసాద్, సైయద్, మహమ్మద్ అలీ, సోను, బయ్యారెడ్డి, విజయ్ కుమార్, అన్వార్, పాలెటి, షామీర్, మొగల్ బాబు, కృష్ణప్ప, వెంకటరమణ, సైయ్యద్ బాషా, ఎం.మల్లప్ప, కృష్ణప్ప, చిట్టి బాబు పాల్గొన్నారు.


ముక్కా సాయివికాస్‌రెడ్డికి కేకు తినిపిస్తున్న అభిమానులు, నాయకులు

ఘనంగా సాయి వికాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పుల్లంపేట

ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి 32వ పుట్టినరోజు వేడుకలను బుధవారం రెడ్డిపల్లి చెరువు కట్ట లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద గండికోట విజయశేఖర్‌రెడ్డి, జికె.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా సాయి వికాస్ అభిమానులు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచికి మారుపేరు, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ ముందుకు వచ్చే ఆపద్బాంధవుడు సాయి వికాస్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ వడ్డేపల్లి, ఆర్ గొల్లపల్లి, దిగువ రెడ్డిపల్లి, ఎగువ రెడ్డిపల్లి, రెడ్డిపల్లి పేట, అనంతంపల్లి టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు పురస్కారాలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్థానిక తహశీల్దార్ సమావేశ మందిరంలో గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎంపిపి భవాని, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,జడ్‌పిటిసి రత్నమ్మ, సర్పంచ్ శివయ్య,ఉప సర్పంచ్ తోట శివసాయి, హరికృష్ణారెడ్డి గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఎంపిటిసిలు, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, షఫీ ,పద్మారాణి,పట్టణ కన్వీనర్ రమేష్,వాలంటీర్లు పాల్గొన్నారు.

బీమా పాలసీపై అవగాహన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం అమలుపరిచే సోషల్ సెక్యూరిటీకి స్కిల్ బీమా పాలసీలపై అవగాహన కల్పించాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్తా కోరారు. బుధవారం స్త్రీశక్తి భవన్లో సీసీలు సంఘమిత్రలు బ్యాంకు మిత్రులతో సమావేశం నిర్వహించారు. సోషల్ సెక్యూరిటీ స్కిల్ పిఎం ఎస్‌బి వై, పిఎంజె బి వై, (అడల్ పెన్షన్ యోజన స్కీమ్) పాలసీలపై అవగాహన కల్పించి బీమా పాలసీలు చేయించాలన్నారు. సమా వేశంలో ఎటిఎం గంగాధర్ , సిసిలు సంఘమిత్ర, బ్యాంక్ మిత్రులు పాల్గొన్నారు.

14 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పేకాట స్థావరంపై దాడులు చేసి 14 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు మదనపల్లి రూరల్ సిఐ యు.సద్గురుడు, స్థానిక ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు..బుధవారం అగ్రహారం పంచాయతీ పూలవాండ్ల పల్లెకు సమీపంలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. మదనపల్లి రూరల్ సిఐ సద్గురుడు ఆధ్వర్యంలో, స్థానిక పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 14 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.22,890లుస్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో జూదాలు, కోడి పందెలు, నాటు సారా విక్రయాలు, అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ లోకేష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.